క్లుప్తంగా

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన లావణ్యశ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ సుందరీకరణకు కృషిచేయాలని కోరారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంతో పాటు ఎత్తొండలోని పోలింగ్ కేంద్రాలను బాన్సువాడ ఆర్డీవో రమేశ్ రాథోడ్ గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నీటి సౌకర్యం, ర్యాంప్, విద్యుత్, టాయిలెట్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ సునీత తదితరులు ఉన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ గురువారం పరిశీలించారు. కేంద్రాలలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్, సిబ్బంది ఉన్నారు.

నేడు మహాజన సభ

రుద్రూర్: మండల వ్యవసాయ సహకార సంఘం 88వ మహాజన సభను శుక్రవారం నిర్వహించనున్నట్లు విండో సీఈవో లక్ష్మణ్ తెలిపారు. సంఘం కార్యాలయ ఆవరణలో విండో చైర్మన్ సంజీవరెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

31న బోధన్ చేనేత సంఘం..

రుద్రూర్: బోధన్ చేనేత సహకార సంఘం 72వ మహాజన సభ ఈనెల 31న నిర్వహించనున్నట్లు సంఘం మేనేజర్ ఈర్వానాగరాజు గురువారం తెలిపారు. బోధన్ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సంఘం అధ్యక్షుడు మోత్కురి నారాయణ అధ్యక్షతన సభ ఉంటుందని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

రెంజల్: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయా విండోల చైర్మన్లు కోరారు. రెంజల్, దూపల్లి, నీలా సొసైటీ మహాజన సభలు గురువారం ఆయా విండో చైర్మన్ల అధ్యక్షతన నిర్వహించారు. కార్యదర్శులు 6 నెలల జమాఖర్చులను చదివి వినిపించారు. దూపల్లి విండో సుమారు రూ. అరకోటి వరకు నిల్వ ఉన్నట్లు వివరించారు. సమావేశాల్లో చైర్మన్లు భూంరెడ్డి, ఇమాంబేగ్, మొయినొద్దీన్, కార్యదర్శులు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అమ్దాపూర్‌లో లక్ష్మీనృసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, ఉమ్మెడ రాజేశ్వర్, రాజేందర్, రవిచంద్ర, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో మున్సిపల్ కార్మికులు చేపడుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ రాజు గురువారం పరిశీలించారు. కార్మికులు వేకువ జామునే రోడ్లను, కాలనీలను శుభ్ర పర్చాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు ఉన్నారు.

యాద్గార్‌పూర్‌లో ఉర్సు

రుద్రూర్: కోటగిరి మండలం యాద్గార్‌పూర్‌లో సైలానిబాబా ఉర్సును గురువారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్, డీసీసీ జిల్లా కార్యదర్శి మనోహర్, కొత్తపల్లి విండో చైర్మన్ సునీల్ కుమార్ చౌదరి, మిర్జాపూర్ చిన్న సాయన్న, బర్ల మధుకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

వేల్పూర్: కుకునూర్ గ్రామంలో ఇటీవల మరణించిన పలు బాధిత కుటుంబాలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం రాత్రి పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ బోజపల్లి సురేశ్, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

మోర్తాడ్: మండలంలోని డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతోంది. వలంటీర్లు గురువారం ఇంటింటా సర్వే నిర్వహించడంతో పాటు నర్సరీలో మొక్కల చుట్టూ పెరిగిన కలుపు తీశారు. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రజలకు వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ మర్రిపల్లి భూపతి, విద్యార్థులు సోని, శ్రీజ, శిల్ప, నరేశ్, సాయి, సుష్మ, మానస, భార్గవి, వర్షిణి, అనిరుధ్, ఘని, సాయితేజ, శ్రావణ్ పాల్గొన్నారు.

పల్లె దవాఖానలో సౌకర్యాల కరవు

- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది
- ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్న రోగులు
- పట్టించుకోని అధికారులు



నేలపై కూర్చుని రికార్డులు రాస్తున్న సిబ్బంది



అల్మరాలు లేక నేలపై ఉంచిన మందులు

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలో కనీస సౌకర్యాలు లేక సిబ్బందితో పాటు చికిత్స కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోడానికి కుర్చీలు లేక పోవడంతో నేలపై కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. జాతీయ ఆరోగ్య పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం సంవత్సరం క్రితం గ్రామంలో పల్లె దవాఖానను ఏర్పాటు చేసింది. దవాఖానలో జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పి లాంటి ప్రథమ చికిత్సలు చేయడానికి ఒక మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్(ఎంఎల్‌హెచ్‌పీ)ని మాత్రమే నియమించారు. ప్రస్తుతం ఎంఎల్‌హెచ్‌పీ ఒక్కరే సహాయకులు ఎవరు లేకుండానే సేవలందిస్తున్నారు.

పల్లె దవాఖానాలోనే ఆరోగ్య ఉప కేంద్రం..

అలాగే గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఎలాంటి పక్కా భవనం లేక పోవడంతో పల్లె దవాఖానలోని ఒక గదిని కేటాయించి కొనసాగిస్తున్నారు. కాగా ఉప కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక పోవడంతో వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. ఉప కేంద్రంలో ప్రథమ చికిత్సలతో పాటు వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణులకు వైద్య పరీక్షలు, బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలతో పాటు ఔషదాలు అందజేస్తారు. కాగా వైద్య సిబ్బంది కూర్చోడానికి సదుపాయాలు లేవు. ఔషదాలను భద్రపరచడానికి అల్మమారాలు లేవు. దీంతో నేలపై కూర్చునే వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ఔషదాలను సైతం నేలపైనే భద్రపరుస్తున్నారు. దీంతో దవాఖానలో పరిస్థితి విషమంగా ఉన్న వారికి సెలైన్ పెట్టే సౌకర్యం లేదు. అలాగే ఒక్కోసారి సిరంజుల కొరత ఉండడంతో బయటి నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అటెండర్ లేక పోవడంతో సిబ్బందే దవఖానాను శుభ్రం చేస్తున్నారు. పల్లె దవఖానాలో నెలకొన్న సమస్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో మార్పు రాలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. విసుగు చెందిన గ్రామస్తులు గత్యంతరం లేక ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. ప్రభుత్వం స్పందించి దవాఖానలో కనీస సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ధర్మానికి కట్టుబడి ఉంటా

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

మాక్లూర్: కలుషితమైపోతున్న రాజకీయాల్లో తాను మాత్రం ధర్మానికి కట్టుబడి ఉంటానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాణిక్‌బండార్ శివారులో ఉన్న ఆలయంలో గురువారం నిర్వహించిన లక్ష్మణ హనుమంత్ సమేత ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తనకు డబ్బు వ్యామోహం లేదని కేవలం ప్రజాసేవ చేయటానికే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అందులోను నియోజకవర్గ ప్రజలు నరకాసురుడి పాలనలో నలిగిపోతుంటే చూసి తట్టుకోలేక పట్టుదలతో రాజకీయాల్లోకి వచ్చి నరకాసురుడి నుంచి ప్రజలను విముక్తి చేశానని అన్నారు. అనంతరం ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు గంగారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

‘హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తున్నారు’



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మోర్తాడ్: గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా నిర్వహించిన బట్టాపూర్ క్వారీ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. హైకోర్టు తీర్పుతో క్వారీని మూసివేసినా ఇప్పుడు అందులోని సామగ్రిని రహస్యంగా తరలించడానికి కుట్రలు పన్నుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, తాళ్లరాంపూర్ మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య అన్నారు. గురువారం ఏర్గట్లలో విలేకరులతో మాట్లాడారు. పొల్యూషన్ బోర్డు, ఇతర ప్రభుత్వ విభాగాల అనుమతులు లేకుండా నిర్వహించిన బట్టాపూర్ క్వారీ అక్రమాలపై తమ పార్టీ నాయకుడు మల్లికార్జున్‌రెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేయడంతో చీఫ్ జస్టీస్ తీర్పును వెలువరించారని నాయకులు స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు క్వారీని సీజ్ చేశారని క్వారీలో ఉన్న క్రషర్ సామగ్రిని కూడా సీజ్ చేయగా ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సామగ్రిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు స్పందించి సామగ్రి తరలించడాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ప్రశాంత్, క్యాతం మహిపాల్, ప్రసాద్, ఆనందం గంగేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



బోధన్‌లో 5కే రన్‌లో పాల్గొన్న అధికారులు



ఆర్మూర్‌లో 5కేరన్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీవో

బోధన్‌టౌన్: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం బోధన్‌లో 5కే రన్ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 5కే రన్‌ను ఆర్డీవో ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహసీల్దార్ గంగాధర్, సీఐలు వీరయ్య, నరేశ్, డ్వాక్రా మహిళలు, పట్టణ ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిణతిని కాపాడాలని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తాలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమంలో భాగంగా 5కే రన్ నిర్వహించారు. తహసీల్దార్ గజానన్, ఎంఈవో రాజగంగారం, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్‌హెచ్‌వో రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాజిరెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



బోధన్ టౌన్: నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను జిల్లా కేంద్రంలో బోధన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసిన వారిలో నాయకులు రవి శంకర్‌గౌడ్, మహ్మద్ షేక్, సంతోష్, సాగర్, జాకీర్‌లు ఉన్నారు.

రెంజల్ మండల నాయకులు



రెంజల్: నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ రెంజల్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అందించి శాలువాతో సత్కరించారు. ఎన్నికల ప్రచారంలో రెంజల్‌కు రావాలని ఆహ్వానించారు. మండలంలో మెజా ర్టీ ఓట్లు సాధించి విజయంలో కీలకంగా పని చే స్తామని భరోసా ఇచ్చారు. బాజిరెడ్డిని కలిసిన వారిలో భూంరెడ్డి, ఆసాని అనిల్, రాఘవేంద ర్, తిరుపతి రాము, తగిలేపల్లి అంజయ్య, సత్యనారాయణ, గవాస్కర్ ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



భీమ్‌గల్: నీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. మండలంలోని తాళ్లపల్లి, రహత్‌నగర్ గ్రామాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ఎంపీడీవో, ఎంపీవోలతో కలిసి చర్చించారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో గంగామోహన్, అధికారులు ఉన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

బాల్కొండ: గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మెండోరా మండల కేంద్రంలో మిషన్ భగీరథ వాటర్‌సరఫరాను గురువారం పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలను ఎంపీడీవో వనజను అడిగి తెలుసుకున్నారు. నీటినిపొదుపుగా వాడటం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో సాయిలు ఉన్నారు.

సజ్జ పంట పరిశీలన



మారంపల్లిలో సజ్జ పంటను పరిశీలిస్తున్న ఏవో

డొంకేశ్వర్: గ్రామాల్లో రైతులు వేసిన సజ్జ పంటకు కత్తెర పురుగు ఆశించడంతో మండల వ్యవసాయాధికారి జ్యోత్స్న భవానీ గురువారం మండలంలో పర్యటించారు. మారంపల్లిలో పంటను పరిశీలించారు. కత్తెర పురుగు ఆకులను తినడం వలన తెల్లని పొర ఏర్పడుతుందని, తద్వారా రంధ్రాలు ఏర్పడుతున్నాయని రైతులు తెలిపారు. దీనికి వ్యవసాయాధికారిణి స్పందిస్తూ మొదటి, రెండో దశలోనే దీనిని గుర్తించాలని, లేదంటే పురుగు కంకిని తినేస్తుందన్నారు. పురుగును నివారించడానికి పిల్ల దశలో ఉన్న ఆకులను ఏరివేయాలన్నారు. ఆమె వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నందిపేటలో..

నందిపేట్: మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ అధికారులు సజ్జ పంటను గురువారం పరిశీలించారు. సజ్జ పంటకు కత్తెర పురుగు ఆశించి నష్టపరుస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఆకులను, కాండంలోని పత్ర హరితాన్ని గోకి తినడం వల్ల ఆకులపై తెల్లటి పొర ఏర్పతుందని మండల వ్యవసాయాధికారి జ్యోత్స్న భవాని తెలిపారు. ఆమె వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కార్పొరేషన్ చైర్మన్లకు సన్మానం



అనిల్‌ను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాల్కొండ: రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను నియామకమైన ఈరవత్రి అనిల్‌ను మండలంలోని కిసాన్‌నగర్‌లో ఉన్న తన నివాసంలో పద్మశాలి సంఘం సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కో–ఆపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ముప్కాల్ మండల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, నాయకులు పెద్ద రాజన్న, షరీఫ్, తాళ్ల స్వరాజ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిని కలిసిన నాయకులు



జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నిజామబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని జగిత్యాలలో ముప్కాల్ మండలం రెంజర్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. పార్టీ నాయకులు ఆకుల రమేశ్, ధర్పల్లి నవీన్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న న్యాయవాదులు

బోధన్: బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు మాత్రమే పోటీ నెలకొనగా గురువారం పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రధాన అధికారి, సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్‌రావు, సహాయ అధికారి రవీందర్ ఎన్నికల వివరాలు వెల్లడించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఈ. పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎస్ఆర్ కోటేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అప్సర్ పాషా, సహాయ కార్యదర్శిగా వాజీద్ హుస్సేన్, కోశాధికారిగా శ్రీధర్‌బాబు, గ్రంథాలయ కార్యదర్శిగా ఆరీఫొద్దీన్, మరో 7 గురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతనంగా ఎన్నికై న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను న్యాయవాదులు సన్మానించారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఎడపల్లి: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ గురువారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. డీఎస్‌వో చంద్రప్రకాశ్, డీఎం సివిల్ సప్లయ్ జగదీశ్వర్, డీఆర్డీవో సాయాగౌడ్, డీపీఎం మార్కెటింగ్ సాయిలు, కొనుగోలు కమిటీ సభ్యులు శ్రీదేవి, జ్యోతి, గ్రామ సంఘం సహాయకులు, సెంటర్ ఇన్‌చార్జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మీ సేవా ఆధార్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా షాహిద్



షాహిద్ అలీని సన్మానిస్తున్న సురేశ్‌రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): నిజామాబాద్ జిల్లా మీ సేవా ఆధార్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా పెర్కిట్‌కు చెందిన షాహిద్ అలీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం షాహిద్ అలీ కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలో రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షాహిద్ అలీ మీ సేవా కేంద్రాలకు ఉచిత విద్యుత్, కమీషన్ పెంచడంపై రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సురేశ్ రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు చందు పట్ల శ్రీనివాస్, కార్యదర్శి సితారి క్షవిన్‌కు షాహిద్ అలీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వనాథం, ధర్మనందం, మీర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశువులకు టీకాలు



గొట్టిముక్కలలో టీకా వేస్తున్న పశువైద్యులు

మాక్లూర్/ వేల్పూర్: మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో మండల పశువైద్యులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలను గురువారం వేశారు. శిబిరంలో 568 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జెక్రాంతి, పశువైద్యులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్ పాండే, గంగాజమున, జైల్‌సింగ్, అహ్మద్‌పాషా, సుదీర్, లక్ష్మి, వినీత, పుష్ప, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఓం భీం బుష్ (తెలుగు) – 4.05
లైన్‌మెన్ (తెలుగు) – 7.15
గామి (తెలుగు) – 10.00

స్క్రీన్-2 – ప్రేమలు (తెలుగు) – 12.00, 3.15, 6.30, 9.45

స్క్రీన్-3 – ఓం భీం బుష్ (తెలుగు) – 11.00, 2.10, 6.05, 9.15

స్క్రీన్-4 – రజాకార్ (తెలుగు) – 12.15, 3.30, 6.45, 10.00

సంక్షిప్తం

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ



భీమ్‌గల్: మండలంలోని పల్లికొండకు చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ ఏశాల కృష్ణ కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, జేజే నర్సయ్య, పల్లె శేఖర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో సునీల్‌రెడ్డి

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. ముస్లిములతో కలిసి ప్రార్థనలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టాలి

రుద్రూర్: వేసవి కాలంలో నీటిని వృథా అరికట్టాలని మండల అభివృద్ధి అధికారి సురేశ్ బాబు అన్నారు. మండలంలోని అక్బర్‌నగర్, అంబం(ఆర్) గ్రామాలను ఆయన గురువారం పరిశీలించి నీటి వనరులను పరిశీలించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. పైపు లైన్ లీకేజీలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేపట్టాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి సాయిలు, ప్రత్యేకాధికారి సంతోష్‌రెడ్డి ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనృసింహస్వామి కల్యాణం

ఎడపల్లి: జానకంపేట శివారులో ఉన్న లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఆలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ వేద పండితులు, అర్చకులు తెలిపారు. స్వామి వారి విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు కొండమాచారి, కృష్ణమాచారి, గ్రామ పెద్దలు నర్సింహులు, గంగాకిశోర్, రామగుడ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

డీసీవోకు ఫిర్యాదు

కమ్మర్‌పల్లి: కోనాసముందర్ సొసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని స్థానిక రైతు కమిటీ సభ్యులు గురువారం జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. సొసైటీ చైర్మన్ సామ బాపురెడ్డి, కార్యదర్శి రాజశేఖర్‌ను బాధ్యులను చేస్తూ వారు ఫిర్యాదు చేశారు. సొసైటీ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో సామ ప్రతాప్‌రెడ్డి, జనార్దన్, చెలిమెల గంగాధర్, చెంగల అశోక్, బలేరావు శంకర్, రైతులు భూమారెడ్డి, జైడి శ్రీనివాస్, బద్దం గంగారెడ్డి, గంగారెడ్డి, సుధాకర్, సంజీవ్, ప్రశాంత్, బాపురెడ్డి, నరేశ్ తదితరులు ఉన్నారు.